మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 12 మార్చి 2024 పేజీలు 8

# ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

- ఇప్పటివరకు 16 మంది అభ్యర్థుల దాఖలు
- మూడు సెట్ల నామినేషన్లు వేసిన జీవన్‌రెడ్డి, నవీన్‌రెడ్డి - హాజరైన ప్రముఖులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నికకు నామినేషన్ దాఖలుకు గడువు ముగిసింది. సోమవారం ఎమ్మెల్సీ నామినేషన్ల గడువు చివరిరోజు కావడంతో మొత్తం 16 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసారు. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారికి కలెక్టర్ రవినాయక్‌కు ప్రధాన రాజకీయ అభ్యర్థులు మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్, నవీన్‌రెడ్డి బిఆర్ఎస్, మూడు సెట్ల చొప్పున అందజేశారు. ఈ ఉప ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 1439 ఉన్నారు. ఇందులో ఇద్దరు ఎంపిలు, 14 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు, 888మంది ఎంపిటీసీలు 83 జడ్పీటీసీలు, 449 కౌన్సిలర్లు ఓటర్లుగా నమోదయ్యారు. అయితే సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా॥ చిన్నారెడ్డి, సిడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, డిల్లీలో రాష్ట్రప్రభుత్వ అధికారి డా॥ మల్లురవి, గద్వాల జడ్పీచైర్‌పర్సన్ సరిత, డిసిసి అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మున్సిపాల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇందిరమ్మ రాజ్యం కావాలి

- పదేళ్ల అరాచకాలతో కేసిఆర్‌ను నమ్మడంలేదు
- ఎమ్మెల్సీ ఎంపి స్థానాలు మావే
- మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని పేదలకు ఇందిరమ్మ రాజ్యం కావాలని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా సోమవారం కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్‌రెడ్డికి మద్దతుగా నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ప్రముఖ నాయకులతో కలిసి జూపల్లి కృష్ణారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కెసిఆర్ పాలనలో అశాంతి, అరాచకం, నియంత, అవినీతి కుటుంబపాలన సాగిందన్నారు. లక్షల కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేసి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రజలు నమ్మడం లేదన్నారు. రాచరిక పాలన వల్ల తెలంగాణ ప్రజలు అన్ని విధాల నష్టపోయారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ని గెలిపించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బతికించారన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల మాదిరిగానే త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ, ఎంపి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా పచ్చగా ఉండాలంటే ఇందిరమ్మ రాజ్యం కేంద్రంలోను రవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరు నూరైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మన్నె జీవన్‌రెడ్డి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

## ఉమ్మడి జిల్లాలోని ఇద్దరు బీజేపీ ఎంపీ అభ్యర్థుల

# గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

- మోదీ మూడవ పర్యాయం పీఎం చేయడమే లక్ష్యం
- బిజెపి నాయకులు, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి, మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి



**వనపర్తి న్యూటౌన్, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలోని మహబూబ్నగర్, నాగర్ కర్నూల్ బీజేపీ ఎంపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని వనపర్తి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ వేదికగా పార్టీలో చేరిన జిల్లా పరిషత్ ఛైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి, సర్పంచ్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి మొదటిసారి బిజెపి జిల్లా కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి. నారాయణ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర నాయకులుగా, క్రియాశీల రాజకీయాలు చేసిన జిల్లా పరిషత్ ఛైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి,మెంటపల్లి పురుషోత్తం రెడ్డి బిజెపి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అందరం కలిసి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. బిజెపి నాయకులు, జిల్లా పరిషత్ ఛైర్మన్ రాకాసి లోక్ నాథ్ రెడ్డి ,రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోదీ మూడవ పర్యాయం పీఎం చేయడమే లక్ష్యంగా బిజెపి పార్టీలో చేరడం జరిగిందని, గ్రామీణ రోడ్ల కనెక్టివిటీకి పీఎం సడక్ యోజన ద్వారా విస్తారంగా రోడ్ల నిర్మాణం, గ్రామాలు, పట్టణాలలో వేస్తున్న సీసీ రోడ్లు ,డ్రైనేజీల కు పూర్తిగా కేంద్ర నిధులేనని, పల్లె ప్రకృతి వనం పార్కులు, రైతు వేదికలు, వైకుంఠ దామాలు, హరితహారం స్కీములు పూర్తిగా కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామీణ అభివృద్ధి జరుగుతుందని వివరించారు.గత ప్రభుత్వంలో అమలుకు నోచుకోని రైతులకు నాబార్డు, ఆర్బిఐ ద్వారా ఇచ్చే బ్యాంకు రుణాలకు వడ్డీ మాఫీ చేయకపోవడం పసల్ బీమా యోజన పై పూర్తిగా నిర్లక్ష్యం రైతు ఉత్పత్తి సంఘం ద్వారా క్లస్టర్ కు కోట్లాది రూపాయల నిధుల సాధనకు రాష్ట్ర ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తానని తెలిపారు. వికసిత్ భారత్ సాధనలో భాగంగా 15 ఫైనాన్స్ కమిషన్ ద్వారా జాతీయ హెల్త్ మిషన్ కు విస్తారంగా నిధులు, పీఎం శ్రీ యోజన ద్వారా జిల్లాలోని అనేక పాఠశాలలకు కోట్లాది రూపాయల నిధులు స్కూలు బిల్డింగులు, సైన్స్ ల్యాబ్, ల్యాబ్ మెటీరియల్ %ఉ% స్పోర్ట్స్ డెవలప్మెంట్ కొరకై విడుదల చేయడం జరిగిందని 5వ అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ మూడవ స్థానానికి చేరుకోవాలంటే మిగతా 2లో

# అందరి సహకారంతో విజయం సాధిస్తాం

- నామినేషన్ దాఖలు చేసిన మన్నే జీవన్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల సహకారంతో మహబూబ్ నగర్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో విజయం సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలకు సంబంధించి సోమవారం నాడు మంత్రి జూపల్లి కృష్ణారావు, మిగతా 2లో

# బీఆర్ఎస్ గెలుపుకు బలం ఉంది

- అధికారంతో కాంగ్రెస్ ప్రలోభాలకు గురి చేస్తుంది
- ప్రజా గొంతుకను శాసనమండలికి పంపించండి
- నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి సుమారు 900 ఓట్లు ఉన్నాయి. మేము చాలా బలంగా ఉన్నాం.. ఖచ్చితంగా బీఆర్ఎస్ గెలుపు తథ్యం అంటూ స్థానిక సంస్థల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నాగర్ కుంట నవీన్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి తన నామినేషన్ దాఖలు చేశారు. మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
12 మార్చి 2024

## గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానమంత్రిగా మోడీనే ఉండాలని నూటికి 78 మంది రాజకీయాలకతీతంగా మోడీ ని అభిమానిస్తున్నారని, 14 మండలాల నాయకులను పార్టీలో చేర్చడం ద్వారా ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాలు బిజెపి గెలిపే లక్ష్యంగా పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,ఓబీసీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి బి శ్రీశైలం ,జిల్లా ఉపాధ్యక్షులు బి కుమారస్వామి, ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్ ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ,పార్లమెంట్ కో కన్వీనర్ దాసరాజు ప్రవీణ్ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ,యువ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదిరే మధు పాల్గొన్నారు.

## అందరి సహకారంతో విజయం సాధిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రనిధులు వెంటరాగా జీవన్ రెడ్డి తమ నామినేషన్ ను దాఖలు చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ కు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. తనకు ఎమ్మెల్సీగా పోటీ చేసే అవకాశం కల్పించిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున్ ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డిలకు జీవన్ రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గత పదేళ్ళలో గౌరవం దక్కిందో లేదో అనే అంశం అందరికీ తెలుసన్నారు. గత మూడు నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ తనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వారికి గౌరవం దక్కేలా చేయడంతో పాటు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానికులు వంశీచంద్ రెడ్డి, గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శ్రీహరి, మేఘారెడ్డి, రాజేష్ రెడ్డి, వంశీకృష్ణ, కశిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి, మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కోత్వాల్, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరై జీవన్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## జానపద కళాకారులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్‌న్యూస్:** అంతరించిపోతున్న జానపద కళాకారులకు చేయూతనివ్వాలన్న ఉద్దేశంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలోని శ్రీ మల్లికార్జున జానపద కళా ప్రదర్శన కళాకారులకు ప్రోత్సహించేందుకు 5000 రూపాయలను ఆర్థిక సహాయం కింద పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు జానపద కళాకారుల ను ప్రోత్సహించాలని విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూపాయలను పంపించారు ఈ కార్యక్రమంలో మెడికల్ రాజు దేవుని విష్ణు సురేష్ గౌడ్ ఉప్పరి విష్ణు హెూటల్ రాములు బొక్కలయ్య ఎర్రర్ రాములు కృష్ణ సతీష్ గౌడ్, మంగళ్ నారాయణ శ్యామ్ బాలయ్య వెంకటయ్య కళాకారుల బృందం పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం గువ్వలకుంట తండాకి చెందిన వి ప్రసాద్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి మానవతాధిపతితో 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అ కుటుంబానికి అందజేశారు గ్రామానికి చెందిన వి ప్రసాద్ మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూపాయలను పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ వేమారెడ్డి శ్రీ మన్యం ఎస్ రాములు ఆర్ భరత్ రెడ్డి ఎల్ నాగిరెడ్డి జి కురుమయ్య ఆర్ గోవర్ధన్ రెడ్డి పి ధర్మానాయక్ ఆర్ పాపిరెడ్డి ఆర్ శేఖర్ రెడ్డి రమేష్ కె శేఖర్ రెడ్డి చంద్రు పి శీను నవీన్ రెడ్డి లు ఉన్నారు

## బీఆర్ఎస్ గెలుపుకు బలం ఉంది

(మొదటి పేజీ తరువాయి)



ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ అభ్యర్థి నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో తాను కొత్తూరు జెడ్పిటిసిగా సేవలు గతంలో అందించానని గుర్తు చేశారు. 2006లో రాజకీయ అరంగ్రేటం చేసిన తాను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు జెడ్పి వైస్ చైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వహించానని గుర్తు చేశారు. బిఆర్ఎస్ నాయకత్వం తనపై ఎంతో విశ్వాసంతో అధినేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితరులు తనపై ఎంతో నమ్మకంతో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తన పేరు ఎంపిక చేశారని, వారి ఆశయానికి అనుగుణంగా ఈ ఎన్నికల్లో గెలుపొందేందుకు పూర్తి కసరత్తు చేస్తానని అన్నారు. జిల్లాలో టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా భారీగా ఓట్లు ఉన్నాయని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అంతేకాకుండా తెలంగాణ వాదం ఎప్పటికీ బలంగానే ఉంటుందన్నారు. అయితే కాంగ్రెస్ అధికార దర్పణంతో డబ్బుల మథంతో ఓటర్లను కొనుగోలు చేసేందుకు చూస్తున్నారని అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జిల్లాలో జెడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపీటీసీలు కౌన్సిలర్లు తమ పార్టీకి మద్దతు తెలిపి ఎన్నికల్లో ప్రజా గొంతుకను శాసనమండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు. 420 హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి హామీలన్నీ 100 రోజుల్లో ఇప్పటికే గాలికి వదిలేసిందని నవీన్ రెడ్డి ఆరోపించారు. ఒక రైతు బిడ్డగా రాజకీయాల్లో తాను వచ్చానని ఎక్కువ ఓటింగ్ పరంగా తమ పార్టీకే బలం ఉందని ప్రజా ప్రతినిధులు విజ్ఞతతో తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజా గొంతుకను కాపాడుకోవాలని నవీన్ రెడ్డి అభ్యర్థించారు. ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు అన్ని వర్గాల నాయకుల సహాయ సహకారాలు తనకు పుష్కలంగా ఉంటాయని గెలుపు పై ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, జెడ్పి వైస్ చైర్మన్ ఈటా గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, కిషోంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్, మామిడిపల్లి ఎంపీటీసీ మాధవి రవీందర్, షాద్ నగర్ కౌన్సిలర్ వెంకటరామిరెడ్డి, జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు, జెడ్పిటిసిలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## ప్రజలల్లో ఎన్నికల పట్ల అత్మవిశ్వాసం కలిగేలా జిల్లా పోలీసుల కవాత్

### - అక్రమంగా మద్యం ,డబ్బు పంపిణీ చేయకుండా చెక్ పోస్టులు - డీఎస్పీ వెంకటేశ్వరరావు



**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల పట్ల ప్రజల్లో ఆత్మవిశ్వాసం కలిగేందుకే పోలీస్ కవాత్ చేపట్టినట్లు డీఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం పట్టణంలోని పురవీధుల గుండా కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎస్పి ముఖ్య అతిథిగా హాజరై కవాత్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోలా ఫ్లాగ్ మార్చ్, పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలోని అన్ని మండలాలలో ఈ పోలీస్ కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక పోలీసులతో కలిసి కేంద్ర బలగాల సిబ్బంది విధులు నిర్వహిస్తారని, అక్రమంగా మద్యం ,డబ్బు పంపిణీ చేయకుండా చెక్ పోస్టులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎవరైనా ఎన్నికల్లో అల్లర్లు సృష్టించేలా ఆకతాయిలు ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, కేంద్ర సాయుధ బలగాల అసిస్టెంట్ కమాండర్ శ్రీరామ్ మండల్, వనపర్తి సీఐ నాగభూషణం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పట్టణ ఎస్సైలు జయన్న,రామరాజు, ఆర్ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు





**నవాబ్ పేట మేజర్ న్యూస్..** డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఉన్న మంచినీటి ప్లాంటును సందర్శించి అక్కడున్న సమస్యలుపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి మధన్ ఈశ్వర్ రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని సూచించారు.కాకర్లపహడ్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యాలను కల్పించేందుకు తన పుట్టినరోజు సందర్భంగా లక్ష రూపాయల విరాళం అందించారు.మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేశారు.మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువా కప్పి గజమాలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామచంద్రయ్య,యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు బోవళ్ళ రాజశేఖర్, మాజీ అధ్యక్షుడు నర్సింహ చారి అమ్మాపూర్ మాజీ సర్పంచ్ అంతయ్య సీనియర్ నాయకులు రఘువీర శర్మ ఓబీసీ సెల్ బంక మల్లేష్ యాదవ్, నవాజ్ రెడ్డి వెంకటేష్ గౌడ్ మైనార్టీ అధ్యక్షుడు అజారోద్దీన్ అలీ, కొల్లి నర్సింహులు చిర్ప సత్యం బంక వెంకటయ్య గోపాల్ శ్రీహరి బంక ఆంజనేయులు శివ కుమార్ నవాబ్ పేట టౌన్ అధ్యక్షుడు తిరుపతయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేత



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాల లో గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి కార్మికుల జీతాలు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నాయని. కార్మికుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలను వేయాలని. అలాగే వారికి సబ్బులు నూనెలో నిత్యవసర సరుకులు. అందించాలని అలాగే ఇన్సూరెన్స్ ఎఫ్ ఐ లు కూడా. తన ప్రభుత్వ సౌకర్యాలు అన్ని కల్పించాలని వారు డిమాండ్ కోరుతూ సోమవారం నాడు దేవరకద్ర తహసిల్దార్ బి శ్రీనివాసులుకి వినతి. పత్రాన్ని అందజేశారు.

## ఆర్థిక పరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి
### - ఆల్ మేవా అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్

**పాలమూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రములో ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక పరమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని ఆల్‌మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ సంఘాల సమావేశంలో కరువు భృతి, పెండింగ్ బిల్లులు పై ముఖ్యమంత్రి పరిష్కారం చేస్తారని భావించామని కానీ వాటిని దాట వేసి ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థికపరమైన సమస్యలు పరిష్కారం కానందున సగటు ఉద్యోగి తీవ్ర నిరాశ లో ఉన్నారన్నారు. రెండేళ్లుగా గత ప్రభుత్వం వీటి గురించి పట్టించు కో నందుకే ఉద్యోగులు ఏక పక్షంగా ప్రభుత్వ మార్పుకు ఓటు వేశారని దీన్ని గుర్తించారని ఆయన ముఖ్య మంత్రి కి తెలిపారు.

## వేరుశనగ గరిష్ట ధర 7189



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వేరుశనగ గరిష్ట ధర 7189 ధర, కనిష్ట ధర 5260, మోడల్ ధర 6361 ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి భగవంతు సోమవారం తెలిపారు. 1577 క్వింటాల వేరుశనగ మార్కెట్ యార్డ్ కు వచ్చిందన్నారు, తూనికలలో ఎలాంటి లోపాలు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నట్టు తెలిపారు, రైతులు తమ పంటను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని కోరారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

## వ్యవసాయ పొలంలో భారీ ముసలి



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ర్యాలంపాడు గ్రామ శివారులో వ్యవసాయ పొలంలో భారీ మొసలిని సోమవారం గ్రామస్తులు గుర్తించారు ర్యాలంపాడు రిజర్వే యర్‌లో నీళ్లు అడుగంటడంతో రిజర్వాయర్ నుంచి గ్రామ శివారులో గల రంగారెడ్డి అనే రైతు వ్యవసాయ పొలంలోముండ్ల చెట్ల పొదల్లో మొసలి ప్రత్యక్షమైంది. స్థానికులు చూసి భయ బ్రాంతులకు గురై వెంటనే డీఎఫ్ఓ అధికారులకు సమాచారం అందించారు. వారు మొసలిని బంధించి జూరాల ప్రాజెక్టులో విడిచిపెట్టారు. మొసలి బరువు 130 కిలోల వరకు ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

## శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ చల్లా



**అయిజ మేజర్‌న్యూస్:** గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల అనంతరం ఆలయానికి వచ్చిన ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి ని దర్శించుకుని అనంతరం ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి కావలసిన సహాయ సహకారాలు అన్ని విధాలుగా అందిస్తామని దేవస్థానం కమిటీ వారికి తెలిపారు దేవస్థానం కమిటీ వారు చెల్లా వెంకట్ రెడ్డికి శాలువాతో సన్మానించి పూలమాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు ప్రజలు ఉన్నారు

## ఐజ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ రితిరాజ్
### - పిర్యాదిదారులు నేరుగా సంప్రదించి తమ పిర్యాదులను అందజేయవచ్చు

**గద్వాల మేజర్ న్యూస్ :** తమ సమస్యలను తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రాలేని వారు మరియు పిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన వారు, ఇతర బాధితులు ఎవరైన ఉంటే బుదవారం ఐజ పోలీస్ స్టేషన్ లో నేరుగా తమను సంప్రదించవచ్చు అని జిల్లాఎస్పీ రితి రాజ్, ఐజ మండల ప్రజలకు తెలియజేశారు. పిర్యాదు దారులకు మరింత చేరువగా ఉండాలనే ఉద్యేశం తో బుదవారం ఐజ పోలీస్ స్టేషన్ ను సందర్శించనున్న సందర్భంగా అక్కడి ప్రజలకు తమను కలుసుకునేందుకు అందుబాటులో ఉంటానని, ఎవరైన తమ సమస్యలను తెలిపేందుకు జిల్లా కేంద్రానికి రాలేని వారు మరియు తమ పిర్యాదులు పరిష్కారం కాలేదని బావించిన వారు, ఇతర బాధితులు ఎవరైన నేరుగా తమను కలుసుకొని వారి సమస్యలను తెలియజేయవచ్చు అని ఎస్పీ తెలిపారు.

# రేపు సంగంబండకు డిప్యూటీ సీఎం, మంత్రి రాక

### - బండరాయి తొలగింపు పనులకు శ్రీకారం
### - హెలిప్యాడ్, సభాస్థలి వేదికలను పరిశీలించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నేతలు





**మక్తల్, మేజర్ న్యూస్:** సంగంబండ రిజర్వాయర్ లో లెవల్ కెనాల్ పనుల్లో భాగంగా సుమారు 400 మీటర్ల బండరాయిని తొలగించే పనులను డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈనెల 13వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, ప్రతిసారీ ఎన్నికల సాకుగానే సంగంబండ బండరాయిని చూయించి ఓట్లు దండుకున్నారని, దాదాపు ఇరవైఏళ్లుగా బండరాయిని పరిష్కరించే యత్నం గతంలో చేయలేదని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మండిపడ్డారు. సంగంబండకు శాశ్వత పరిష్కారం చూయించాలనే ఉద్దేశంతో...గెలిచిన వెంటనే కేవలం 18 రోజుల్లోనే సంగంబండ ఫైల్ కు పరిష్కారం దిశగా కృషి చేశానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలను కలిసి...సంగంబండ వాసులకు రావాల్సిన కూలీ పరిహార నిధులు దాదాపు 12 కోట్ల రూపాయలు ఇప్పటికే లబ్దిదారుల అకౌంట్లలో జమ చేశామని అన్నారు. దీంతో సంగంబండ బండరాయికి మోక్షం కలిగించే దిశగా...ఈనెల 13వ తేదీ బుధవారం రోజు డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు సంగంబండకు వచ్చి బండరాయిని తొలిగించే పనులకు శ్రీకారం చుట్టనున్నారని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు సంగంబండకు హెలికాప్టర్ లో డిప్యూటీసీఎం భట్టివిక్రమార్క, నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం కాంగ్రెస్ నేతలతో కలిసి బండరాయితోపాటు రిజర్వాయర్ గేట్ వద్ద హరితహోటల్ కు భూమిపూజ చేసే స్థలాన్ని పరిశీలించారు. ఆ తర్వాత హెలిప్యాడ్, బహిరంగసభ కోసం స్థలం పరిశీలించారు. రిజర్వాయర్ నిర్వాసిత గ్రామాలు సంగంబండ, ఉజ్జెల్లి, గార్లపల్లివాసులు కేవలం 20వేలకే తమ భూములు కోల్పోయారని, వారికి పెండింగ్ లో ఉన్న నిధులను త్వరగా విడుదల చేశామని అన్నారు. దీంతోపాటు అనుగొండ, దాదన్ పల్లి, నేరడ్ గోమ్, భూత్పూర్ వాసులను సైతం ఆదుకునే దిశగా చర్యలు చేపట్టామన్నారు. దశాబ్దాల కల అయిన సంగంబండ రిజర్వాయర్ లో లెవల్ కెనాల్ పనులకు అడ్డు తొలగనుందని, గూర్లపల్లి, వనయకుంట, దాసర్ దొడ్డి, తిర్మలాపూర్, వద్వాట్, అమ్మపల్లి, అడవిసత్యారం, మాగనూరు ప్రాంతాల్లో సుమారు 7వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. అతిత్వరలో కెనాల్ పనులు పూర్తిచేసి, ఆయా గ్రామాలకు సాగునీరు అందించడమే తన ధ్యేయమని అన్నారు. దీంతోపాటు పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం మక్తల్ మండలంలోని భూత్పూర్ రిజర్వాయర్ నుంచే ప్రారంభమవుతుందని, సుమారు 30వేల ఎకరాల వరకు మక్తల్, ఉట్కూర్ మండలాల్లో సాగునీరు అందనుందని, ప్రాజెక్ట్ పేరులో మక్తల్ ను చేరుస్తూ, మక్తల్–పేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంగా మార్చాలని సీఎం రేవంత్ ను అడిగిన వెంటనే....ఏకంగా గెజిట్ ను మారుస్తూ ప్రాజెక్ట్ పేరును మక్తల్–పేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంగా మార్చాలని, ఈ క్రెడిట్ అందరికీ దక్కుతుందని అన్నారు. బుదవారం జరిగే మంత్రుల సభకు మక్తల్ నియోజకవర్గంలోని అన్నిగ్రామాలనుంచి పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, కట్టా సురేశ్ గుప్తా, సత్యారెడ్డి, చెన్నారెడ్డి, కావలి తాయప్ప, కావలి ఆంజనేయులు, కేశవరెడ్డి, కావలి రాజేందర్, కల్లూరి గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## పీయూ అధ్యాపకుడు ఈశ్వర్ కుమార్‌కు డాక్టరేట్





**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల లో గత పుష్కర కాలంగా అధ్యాపకుడిగా సేవలందిస్తున్న అపుట ఈశ్వర్ కుమార్ కు డాక్టరేట్ పట్ట ప్రకటిస్తున్నట్లు బిజూ పట్నాయక్ యూనివర్సిటీ అఫ్ టెక్నాలజీ ఒడిస్సా పరీక్షల విభాగాధిపతి సోమవారం ఒక అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈశ్వర్ కుమార్ మహబూబ్ నగర్ పట్టణానికి చెందిన లక్ష్మి -లక్ష్మయ్య దంపతులకు జన్మించారు. మంచి చదువరి అయిన ఈశ్వర్ కుమార్ విద్యాభ్యాసం అంత పాలమూరు పట్టణంలో జరిగింది. 2009 లో ఫార్మసీ విభాగంలో అత్యంత విశిష్టమైనదిగా భావించే గేట్ పరీక్షలో అర్హత సాధించి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. అనంతరం 2016 లో ఒడిస్సా రాష్ట్రం లోని ప్రతిష్టాత్మక బిజూ పట్నాయక్ యూనివర్సిటీ అఫ్ టెక్నాలజీ లో నిరంజన్ పాత్రు పర్యవేక్షణలో సుదీర్ఘకాలం పరిశోధన చేసి డాక్టరేట్ పట్ట అందుకున్నాడు. ఫార్మసీ విభాగంలో ఫార్ములాషన్ అండ్ ఆప్టిమిజషన్ అఫ్ ఏతోసోమాల్ ట్రాన్సడర్మల్ పటచెస్ కంటైనింగ్ దులోక్సటీన్ అండ్ గ్లిమెపేరైడ్ అనే అంశం పై చేసిన పరిశోధన కు గానూ డాక్టరేట్ పట్ట లభించింది. ఈశ్వర్ కుమార్ పాలమూరు విశ్వవిద్యాలయం లో గత 12 సంవత్సరాలు గా బోధన తో పాటు న్యూ ఫార్మసీ బాలురు హాస్టల్ వార్డెన్ గా మరియు జాతీయ సేవ పథకం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రం అధికారి గా అనేక సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. పీహెచ్డీ పట్టా అందుకున్న సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎల్.బి.లక్ష్మి కాంత్ రాథోడ్ ఈశ్వర్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందిచి, పరిశోధనల లో యూనివర్సిటీ కి మరింత మంచి పేరు తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ మధుసూధన్ రెడ్డి, సీనియర్ ఆచార్యులు నాగభూషణం, బిఎస్.రావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుజాత, విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మరియు అధ్యాపకులు డాక్టర్ భూమయ్య,డాక్టర్ రవి కుమార్, డాక్టర్ అర్జున్ కుమార్,డాక్టర్ కరుణాకర్ రెడ్డి, తరుణ్ స్వాతి సుస్మిత డాక్టర్ సిలస్, గాలన్న,సోమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి - సిఐటియు జిల్లా అధ్యక్షులు బి,ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజన్ పరిధిలోని ఆశా వర్కర్లు అందరూ కల్వకుర్తి డిప్యూటీ డిఎంహెచ్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిఎంహెచ్వో సుధాకర్ లాల్ కు వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ ఆశా వర్కర్లతో అనేక పనులు చేయించుకుంటూ వారికి సరైన వేతనాలు, అలవెన్సులు ఇవ్వడంలేదని మండిపడ్డారు, ప్రభుత్వం ఆశ వర్కర్ల ను అటు కార్మికులుగాను ఇటు ఉద్యోగులుగాను ఏ రకమైన గుర్తింపు ఇవ్వడం లేదని అన్నారు, ఆశ వర్కర్లకు పిఎఫ్ ,ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని గత ప్రభుత్వం పట్టించుకోలేదని కనీసం కాంగ్రెస్ ప్రభుత్వమైన పట్టించుకోని వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు, అదేవిధంగా ప్రతి సంవత్సరం లెప్రసీ సర్వే చేయించుకొని డబ్బులు ఇవ్వడం లేదని, నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్ ఉన్నవని వెంటనే సర్వేల పెండింగ్ డబ్బులు ఇవ్వాలన్నారు, పెండింగ్ వేతనాలు చెల్లించి, రాజకీయ వేధింపులు అరికట్టలని, లేని ఎడల ఎంతటి ఉద్యమానికైనా వెనకాడమని హెచ్చరించారు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిలుక బాల్ రెడ్డి, ఆశ వర్కర్స్ యూనియన్ కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ మండలాల అధ్యక్షురాలు యాదమ్మ, జహెదా ప్రభావతి, స్వప్న, సూర్య కళ, విద్య రాణి, వలియా,భాగ్యమ్మ తదితరులు ఉన్నారు.

## ఆద్య నృత్యాలయ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి ఆలయంలో నృత్య ప్రదర్శన



**మక్తల్, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవాలయం ఆధ్వర్యంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆద్యనృత్యాలయ క్లాసికల్ డాన్స్ అకాడమీ నాట్య గురువులు జోషి హారతి గోపాలాచార్య శిక్షణలో విద్యార్థులు సాయి సప్తశ్రీ, ఆద్య సహస్ర, ప్రతీక, నిహారిక, అక్షిత, ఇతరులు శివపార్వతుల కళ్యాణం, భస్మాసుర వధ నృత్య ప్రదర్శన అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఆలయ కార్యనిర్వహణాధికారి నృత్య ప్రదర్శనను మెచ్చుకోవడం తోపాటు. ప్రశంసా పత్రం, మెడల్ అందించి, నాట్య గురువులు జోషి హారతి గోపాలాచార్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పసుల రంజిత్ రెడ్డి, మానస, డా.నాగరత్న, వాణి, దినేష్, జయశ్రీ టీచర్ పాల్గొన్నారు.

## రీజియన్ కాన్ఫరెన్స్‌కు తరలిన కల్వకుర్తి లయన్స్ సభ్యులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** హైదరాబాద్‌లోని కర్మన్ ఘాట్‌లో ఏపీఆర్ లో నిర్వహిస్తున్న లయన్స్ రీజియన్ సమావేశానికి సోమవారం కల్వకుర్తి లయన్స్ క్లబ్ సభ్యులు తరలి వెళ్లారు. రీజియన్ పరిధిలోని 14 క్లబ్ల సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు, కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ కిషన్, శ్రీనివాస్, జూలూరు సత్యనారాయణ ఉన్నారు.

## జాతీయ సమగ్రత శిబిరానికి విద్యార్థి ఎంపిక



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 కు చెందిన ప్రథమ సంవత్సరం విద్యార్థి కె నరేష్ .. కర్ణాటక రాష్ట్రంలోని గ్రామీణ అభివృద్ధి-పంచాయితీ రాజ్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయ సమగ్రత శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ షేక్ కలందర్ బాషా తెలిపారు. ఈ నెల 14 నుండి 20 వరకు జరిగే ఈ శిక్షణ శిబిరానికి కళాశాల విద్యార్థి ఎంపిక పట్ల కళాశాల పిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. డి. శ్రీపతినాయుడు, ఎంఎస్ఎస్ యూనిట్ 2 పోగ్రాం ఆఫీసర్స్ మనోజ్ కుమార్, తదితర అధ్యాపక బృందము, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన జిల్లా రవాణా శాఖ అధికారి



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబా గద్వాల జిల్లా రవాణా శాఖ అధికారిగా %u% వెంకటేశ్వర రావు సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు, గతంలో హైదరాబాద్ లో బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై జోగులాంబా గద్వాల జిల్లా కు వచ్చారు, గతంలో ఇక్కడ పనిచేసిన పురుషోత్తం రెడ్డి బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే,

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అంకీళ్ల గ్రామపంచాయతీలోని బస్టాండ్ సమీపంలో గల్లీ దోస్తులు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్నిగ్రామ పెద్దలతో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ కుమార్ మాట్లాడుతూ, వేసవి కాలంలో చలివేంద్రం ప్రయాణికులకు , గ్రామ ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేశారని తెలిపారు. చలివేంద్రం ఏర్పాటుకు కృషి చేసినందుకు గల్లీ దోస్తులను ఆయన అభినందించారు. రాజశేఖర్ గౌడ్, ఎం రాములు, వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ హన్మయ్య, అచితారెడ్డి, ఎండిఖాదీర్, చాన్ పాషా, కోమటి నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పనితీరు పట్ల ప్రజలు అసహనం

**- ఎమ్మెల్సీ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి**

**- ప్రభుత్వాన్ని నడిపే సమర్థత కాంగ్రెస్ పార్టీకి లేదు - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**





**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాబోవు ఎమ్మెల్సీ పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ప్రభుత్వం పనితీరు పట్ల ప్రజలకు అసహనం ఏర్పడిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు సోమవారం గోపాలపేట మండల కేంద్రంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో రేవల్లి గోపాల్పేట మండల కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు ప్రభుత్వం ఏర్పడిన ఒక నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల వ్యతిరేకత మొదలైందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కావని 420 మోసం హామీలు అని అన్నారు ప్రభుత్వాన్ని నడిపే సంబంధిత కాంగ్రెస్ పార్టీకి లేదని ఇచ్చిన హామీలు రైతుబంధు రైతు రుణమాఫీ ధాన్యం కొనుగోలు పై 500 బోనస్ హామీలు నిలుపుకోలేదని ఎద్దేవా చేశారు రైతులకు నీరు కరెంటు ఇవ్వకపోవడం వల్ల రైతులు సాగుచేసిన పంటలను మూగజీవాలకు మేతగా వేసే దుస్థితి దాపరించిందని ఆయన విమర్శించారు చివరి యాసంగి పంటకు నీళు ఇచ్చిన ఘనత కేసిఆర్ ది అని గుర్తు చేశారు అభివృద్ధిలో తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు కేసీఆర్ అని అన్నారు నాయకుల కార్యకర్తలపై నేను పూర్తి విశ్వాసంతో ఉండాలని అదే విశ్వాసంతో పనిచేసి ఎమ్మెల్సీ పార్లమెంట్ ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలని ప్రతి ఒక్క కార్యకర్తకు గుర్తు చేశారు అంతేకాక పార్టీకి ద్రోహం చేసిన వారిని క్షమించే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ కొత్తగా అభివృద్ధి చేస్తుందన్న నమ్మకం లేదని మనం మంజూరు చేసిన అభివృద్ధి పనులు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేయాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మెజారిటీ ప్రజాప్రతినిధులుగా ఉన్న మనం మన అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిట శ్రీధర్ నాగం తిరుపతిరెడ్డి కురుమూర్తి యాదవ్ వైసీపీ చంద్రశేఖర్ తిరుపతయాదవ్ నందిమల్ల అశోక్ రేవల్లి ఎంపీపీ సేనాపతి మధుసూదన్ రెడ్డి హరియన మతిన్ శ్రావణ్ కుమార్ రవి రాజారెడ్డి బిళ్ళ కంటి రాజు మాజీ సర్పంచ్ శేఖర్ యాదవ్ శ్రీనివాసులు

## రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిల్ రేస్‌లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు



**మక్తల్, మేజర్ న్యూస్ :** ఈనెల 9,10 వ తేదీలలో మెదక్ జిల్లా రామాయణం పేటలో జరిగిన 8 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి మౌంటెన్ సైకిల్ రేస్ ఛాంపియన్షిప్ లో, నారాయణపేట జిల్లా నుండి మొదటిసారిగా 6 మంది బాలబాలికలు పాల్గొని, సైక్లింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచారని జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శ విశ్రాంత పీఈటి బి.గోపాలం సోమవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. 14 సంవత్సరాల లోపు బాలురు 10 కి.మీ సైకిల్ రేసులో యు. వినయ్ కుమార్ 7 వ స్థానం, ఎం. శ్రీ చాతుర్య 9 వ స్థానం. అబ్దుల్ రెహ్మాన్ 20వ స్థానం. బాలికలు :- వి .అక్షర 12వ స్థానం, బి .మహేశ్వరి 15వ స్థానం, అబ్దుల్ రెహ్మాన్ 20వ స్థానం . 16 సంవత్సరాల లోపు బాలుర 15 కిలోమీటర్లు సైకిల్ రెస్ లో డి. చక్రవర్తి 11వ స్థానం సంపాదించిన నారాయణపేట జిల్లా బాలబాలికలకు, తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. మల్లారెడ్డి ,ప్రధాన కార్యదర్శి విజయ్ కాంత్ రావు ,మెదక్ జిల్లా అధ్యక్షుడు జానకిరామ్, అబ్జర్వర్ మనోహర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందినట్లు బి.గోపాలం తెలిపారు. నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి .గోపాలం పీఈటిగా రిటైర్మెంట్ పొంది, 68 సంవత్సరాల వయసులో కూడా క్రీడా అసోసియేషన్లు మెయిన్టైన్ చేస్తూ, క్రీడాకారులను తయారు చేస్తున్నందుకు, వారిని ప్రోత్సహించినందుకు రాష్ట్ర సైకిలింగ్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి, విజయ కాంతారావు, సైకిలింగ్ కోచ్ యాదగిరి,జానకిరామ్, మనోహర్, జిల్లా సైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి .గోపాలమును ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ రావూఫ్, గోవింద్ పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు నిరసన



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లో నెలరోజులకు పైగా సమ్మె చేశామని ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు, గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, వయసు మించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికిఉద్యోగం ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలన్నారు, ఐడెంటి కార్డు ఇవ్వాలని, ప్రమాదంలో మరణిస్తే 10 లక్షల ఇన్సూరెన్స్ ప్రకటించాలన్నారు, ఆరు నెలల నుండి జీతాలు ఇవ్వకుంటే ఎలా జీవనం సాగిస్తారని ప్రశ్నించారు, అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి, సిఐటియు వంగూరు మండల కార్యదర్శి శివరాములు, గ్రామపంచాయతీ యూనియన్ కల్వకుర్తి అధ్యక్ష కార్యదర్శులు మహేష్, శంకర్, అర్జున్, ఉరుకొండ మండల అధ్యక్షులు పరశురాములు, కార్యదర్శి ఆంజనేయులు, వెంకటమ్మ, లక్ష్మమ్మ, పరశురాములు, చంద్రయ్య, తదితరులు ఉన్నారు

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం : ఆర్టీసీ ఆర్‌ఎం శ్రీదేవి



**పాలమూరు మేజర్ న్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ వి.శ్రీదేవి అన్నారు.స్థానిక పారిశ్రామిక వాడలోని ఫోరం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు చెందిన కారుణ్య నియామకాలను త్వరలో చేపట్ట నున్నా మని తెలిపారు.విశ్రాంత ఉద్యోగులకు మందులు కొరత లేకుండా తగు చర్యలు తీసుకుంటా మన్నారు.త్వరలో నాగర్ కర్నూల్ డివిజన్ పాలెం లో మరో ఆర్టీసీ క్లినిక్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె తెలిపారు.పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రీజియన్ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం విశ్రాంత ఉద్యోగుల జీవితం కాలం ప్రయాణపు ఐడెంటిటీ కార్డులను ఆర్‌ఎం విశ్రాంత ఉద్యోగులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆర్‌ఎం,పిఓ లను పూల మాలలు, శాలువాలతో ఘణంగా సన్మానించారు.ఫోరం అధ్యక్షుడు రాజసింహుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిఎంయూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జి.లక్ష్మణ్ గౌడ్, నారాయణ, ఉమేష్ కుమార్, భగవంతు, నాగాంజనేయులు, మోహన్ రెడ్డి, బిహెచ్ కుమార్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# పార్కులో పట్టింపులేక ఎండుతున్న మొక్కలు





**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ లో గత కొన్ని రోజుల నుండి సక్రమంగా మేయింటేనెన్సు లేక పార్కులో ఉన్న గడ్డి మొక్కలు పులా మొక్కలు పూర్తిగా ఎండిపోతున్నాయి. ప్రతిరోజు పిల్లలు పెద్దలు మహిళలు సాయంత్రం వేళ స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్ సందర్శిస్తారు. నారాయణ పెట్ జిల్లా కేంద్రంలో ఉన్న ఏకైక ఉద్యానవనం. చిన్న పిల్లలకు మంచి ప్రదేశం మరియు పిల్లల కోసం చిన్న మైదానం. భౌగోళిక ప్రాంతంలో పెద్దది కాకపోయినా, పెద్దలు వాకింగ్ , యోగాసనాలు, చిన్నపిల్లలు ఆటలు ఆడటానికి వెళ్తారు కానీ తీరా చూస్తే పార్కులో అధికారుల వైపల్యమా లేక పాలకుల నిర్లక్షమ పార్కులో ఉన్న కుర్చీలు కుడా విరిగిపోయాయి. దానితో పాటు పార్కు లో ఉన్న గడ్డి మొక్కలు ఎండిపోతున్నాయి. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని పార్కుల్లో ఉన్నటువంటి చెట్లకు నీళ్ళు పడితే బాగుంటుందని సందర్శకులు కోరుతున్నారు.

## మామిడి తోటల రైతులను ఆదుకోవాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మామిడి తోటల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ పేర్కొన్నారు. జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో చిట్యాల దగ్గర గల మామిడి తోటలను సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేశ్వరా చారి సందర్శించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ ఈ సంవత్సరం మామిడి తోటలో పూత అధికంగా వచ్చిన సుమారు ఆరు ఏడు సార్లు మందులు స్ప్రే చేసిన 80 శాతం పూత రాలిపోవడంతో మామిడి తోట రైతులు కవులు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అధికారులతో ప్రభుత్వం సర్వే చేయించి మామిడి తోట రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీనికి తోడు భూగర్భ జలాలు నీరు ఇంకిపోవడంతో కొన్ని ప్రాంతాల్లో కాలువలకు నీళు రాకపోవడం మామిడి తోటలకు నీరు లేక ఉన్న కాయలు కూడా చేతికి రాకపోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడులను పెద్ద ఎత్తున నష్టపోయినందున రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డిలు తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు రాములు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనల ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ కళాశాలలో వాణిజ్య శాస్త్ర విభాగము ఆధ్వర్యంలోనే 2024 జాతీయస్థాయిలో రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్టు రిపోర్ట్ పై ఒకరోజు కెపాసిటీ బిల్డింగ్ అనే ప్రోగ్రామ్‌ను బ్లెన్ డెడ్ మోడ్లో విద్యార్థులకు అధ్యాపకులకు అవగాహన కార్యక్రమును నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ ,విద్యార్థులకు రీసెర్చ్ యొక్క ప్రాముఖ్యతను మారుతున్న విద్యావ్యవస్థలో ఎన్ఈపి 2020 ప్రకారం పరిశోధనల ద్వారా నైపుణ్యాలను పెంపొందించే అవకాశాలను కలిగి ఉండాలన్నారు. కామర్స్ మరియు సోషల్ సైన్స్ అధ్యాపకులకు నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణా తరగతులు తోడ్పడతాయని, డిగ్రీ కళాశాల స్థాయిలో ఈ ప్రాజెక్టు వర్క్ తప్పనిసరి చేయడం ద్వారా విద్యార్థులు పరిశోధనా నైపుణ్యాలను నేర్చుకొని తదుపరి తరగతులలో రాణించగలుగుతారని తెలియజేశారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఏ ప్యాట్రిక్ ఆంటోనీ విచ్చేసి విద్యార్థులు రీసెర్చ్ నిర్వహించే విధానాన్ని సమస్య గుర్తింపుతో మొదలుపెట్టి లక్ష్యాలను ఎలా నిర్ధారించుకోవాలి పరిశోధన సమీక్షలను అధ్యయనం ద్వారా రీసర్చ్ గ్యాప్‌ను గుర్తించి ఏ విధమైన టూల్స్ ద్వారా పరికల్పనలను అధ్యయనం చేయడం దత్తాంశ సేకరణ రకాలను మరియు రిపోర్టు రైటింగ్ వరకు ఇలా చేయాలి అని క్లుప్తంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వాణిజ్యశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ బి నాగలక్ష్మి అకాడమీ కోఆర్డినేటర్ ఆర్ లావణ్య సురయ్య జబీన్ అధ్యాపకులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం మార్చాలనే మాట సభము కాదు

### - గిద్ద విజయ్ కుమార్ స్వేరో జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు

**తిమ్మాజిపేట మేజర్‌న్యూస్ :** కర్ణాటక సీనియర్ ఎంపీ ఆనంద్ కుమార్ యజ్ఞ 400 సీట్లు బిజెపికి వస్తే భారత రాజ్యాంగాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని మార్చేస్తాం అనే మాట వెనక్కి తీసుకోవాలని జోగులాంబ గద్వాల జోనల్ అధ్యక్షులు గిద్ద విజయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దాదాపు 75 సంవత్సరాల భారతదేశ స్వాతంత్రంలో లౌకిక ప్రజాస్వామ్యం జరుగుతుంది. కానీ భారతీయ జనతా పార్టీ భారత రాజ్యాంగాన్ని మార్చాలని కొందరు బిజెపి నాయకులు మంతనాలు జరుపుతున్నారు. మరి కొందరు పబ్లిక్ గా అక్కడక్కడ భారత రాజ్యాంగం మార్చాలని కొందరు నాయకులు మాట్లాడుతున్నారు. భారతీయ జనతా పార్టీ మీ ఆలోచన మీ నిర్ణయాలను భారత రాజ్యాంగం మార్చాలనే మీ ఆలోచనను వెనక్కి తీసుకోవాలి లేకుంటే భారత రాజ్యాంగం మార్చాలని ఏ ఒక్కరు మాట్లాడిన వారిపై చట్ట పరమైన కేసులు పెడతామని అన్నరు. భారత భారతదేశాన్ని పరిపాలించడానికి సరైన లౌకిక ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు ఉపాధి ఆరోగ్యం చదువు కులమతాలతో సంబంధం లేకుండా ప్రజలను సరైన విధంగా పాలించడానికి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని సరైన ప్రభుత్వాన్ని ఎంచుకోవాలని అన్నారు

## పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు

### - తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతిస్తామని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి రాష్ట్ర అధ్యక్షులు బెల్లాపు దుర్గారావు వెల్లడించారు. తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా వన్నెం శంకర్‌ను నియమించడంతో రాష్ట్ర అధ్యక్షులు బెల్లపు దుర్గారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం తక్షణమే ఫెడరేషన్లకు పాలకమండలి వేయాలని, బడ్జెట్ కేటాయించాలని, ఫెడరేషన్ డిమాండ్ ఉన్న కులాలు మేర, గంగపుత్ర, బొందిలి, దూదేకుల, ఆరెకటిక తదితర డిమాండ్ ఉన్న కులాలకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి, పాలకమండలి వేసి, బడ్జెట్ కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కార్యవర్గం ఆదేశాల మేరకుఫెడరేషన్ కులాల డిమాండ్లకు అనుకూలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు.

## పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో 7 పరీక్ష కేంద్రాలలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఏంఏ తెలుగు, ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్ ఎంస్సీ బోటనీ, జూలోజి, కెమిస్ట్రీ, ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ, ఫిజిక్స్ మొదలగు సబ్జక్ట్సలలో పరీక్షలు జరుగుతున్నాయి. ఉపకులపతి ప్రొ లక్ష్మీకాంత్ రాథోడ్ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశి, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, ఎగ్జామ్స్ పకడ్బందీ నిర్వహణలో చీఫ్ సూపరిండెంట్స్, అబ్జర్వర్స్, ఇన్విజిలేటర్స్ చిత్త శుద్ధితో పనిచెయ్యాలని అన్నారు. వీసీతో పాటు ఇంచార్జి రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్‌కుమార్, ప్రత్యేక అధికారి నాగ భూషణం, చీఫ్ సూపరింటెండెంట్ డా చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా కృష్ణయ్య, పీర్వో డా రవి కుమార్ ఉన్నారు.

## డిగ్రీ కళాశాలలో పార్లమెంట్ విధానంపై సదస్సు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్. షేక్ కలందర్ బాషా అధ్యక్షతన, రాజనీతి శాస్త్ర విభాగము, యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువత కేంద్రం వారి ఆధ్వర్యంలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ – మాక్ పార్లమెంట్ “ అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్.. విద్యార్థులకు పార్లమెంట్ యొక్క విశిష్టతను, హక్కులను బాధ్యతలపై మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పట్ల, పార్ల మెంటరి విధానము పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన కలిగి ఉంగాలని తెలిపారు. విద్యార్థులు మాక్ పార్లమెంట్లో పాల్గొని పార్లమెంటరీ వ్యవస్థపై అవగాహన కలింగించి, ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు మెమెంటో, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. డి.శ్రీపతి నాయుడు, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యుదజన అధికారి ప్రొ. కోట నాయక్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాస్, నరేష్ బాబు, విజయలక్ష్మి, రాణి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## ఎస్బిఐ కార్యాలయం ముందు సిపిఎం నాయకుల ధర్నా




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించి ఎన్నికల బాండ్ల వివరాలను బయట పెట్టడం సరైంది కాదని సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎస్‌బిఐ బ్యాంకు ముందు ధర్నాకు దిగారు, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు చిలుక బాల్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డగోలుగా తీసుకున్నదని దీని ద్వారా వేలకోట్ల రూపాయలు బిజెపి ఖాతాలో జామ చేసుకొని ఎన్నికల్లో ఖర్చు పెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు, బాండ్ల వివరాలు ఎన్నికల కమిషన్ కు ఇవ్వాలని ఎస్బిఐ బ్యాంక్ ఆల్ ఇండియా చైర్మన్ బిజెపికి తొత్తుగా మారారని చైర్మన్ ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ఆంజనేయులు, సి,ఆంజనేయులు, జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య, బాలస్వామి, శివరాములు, చంద్రయ్య, పరశురాములు, తదితరులు ఉన్నారు.

## ఎంఎల్‌సి ఉపఎన్నికకు నామినేషన్ దాఖలు చేసిన మన్నే జీవన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మన్నేజీవన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ రితిరాజ్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా వివిధ సమస్యల పై వచ్చిన ప్రజా ఫిర్యాదులను జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భార్య భర్తల మధ్య వచ్చే చిన్న చిన్న సమస్యలకు ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకునే దాకా వెళుతున్నారని అలాంటి ఫిర్యాదులను సునితమైనవిగా భావించి వారిని ఫ్యామిలీ కౌన్సిలింగ్‌కు పంపి కౌన్సిలింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించి వారితో మాట్లాడుతూ అక్కడి స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పోలీస్‌ల స్పందన గురించి ఆడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల పై ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ, పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్కరించడం, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. పిర్యాదుదారులు సివిల్ వివాదాలను కోర్టులోనే పరిష్కరించుకో వలసిందిగా వారికి సూచించారు. వచ్చిన ఫిర్యాదులలో భర్త వేదింపులకు సంబందించి -01 పిర్యాదు. అమ్మాయి మిస్సింగ్ కు సంబందించి -0 1పిర్యాదు. ఎస్సీ, ఎస్టీ కేసుకు సంబంధించి -01 పిర్యాదు. ఇతర అంశాలకు సంబంధించి -02 పిర్యాదులు

## ఏదుల రిజర్వాయర్‌లో వ్యక్తి మృతదేహం లభ్యం



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శానాయపల్లి గ్రామానికి చెందిన కండే బాలచంద్రయ్య 69 (సం) అనే వ్యక్తి మృతదేహం పాత బండరాయి పాకుల గ్రామ సమీపంలో ఏదుల రిజర్వాయర్ డ్యాంలో దొరికినట్లు ఎస్సై తిరుపతిరెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం శానాయిపల్లి గ్రామానికి చెందిన కండే బాలచంద్రయ్య మూడు రోజుల క్రితం శానాయిపల్లి గట్టుపై గల దేవుని దగ్గరికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు, కానీ తిరిగి రాలేదు. గుడి దగ్గరే ఉండి ఉంటాడని భావించిన కుటుంబ సభ్యులు జాతరలో వెతుకుతున్నారు. కానీ ఆదివారం ఏదుల రిజర్వాయర్ డ్యాంలో ఒక వ్యక్తి మృతి దేహం లభించింది. అని సమాచారం తెలుసుకున్న బాల చంద్రయ్య కుమారుడు బాలపిరు అక్కడికి వెళ్లి చూసి మృతదేహం తన తండ్రి దేనని నిర్ధారించి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందజేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు వ్యక్తి మృతదేహాన్ని రేవల్లి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కొరకై తరలించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. కుమారుడు బాలపిరు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతిరెడ్డి తెలిపారు

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రానికి చెందిన పద్మమ్మ వెంకటేష్ ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హాజరైన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి,సద్దనోముపల్లి గోపాల్,మాజీ ఎంపిపి గోవింద్, మాజీ ఉప సర్పంచ్ సిక్కిల మల్దకల్, విఠలపురం షేక్షవాలీ, కిష్టన్న, ఎంపిటీసి తిమ్మప్ప, ఆంజనేయులు, తెలుగు రామాంజనేయులు, చిన్నయ్య, పరుశ, తిమ్మప్ప, కొండపాకు, నాగరాజు, లక్ష్మినారాయణ, మహేష్, రంగన్న తదితరులు ఉన్నారు.

## ప్రతి సోమవారం అభిషేకం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొంకల గ్రామంలో గ్రామంలో శివాలయంలో ప్రతి సోమవారం అభిషేకాలు జరుగుతాయని శివ మలాదరణ వేసుకున్నటువంటి వారు తెలిపారు. గ్రామంలోని ప్రజలు అందరూ ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకోగలరని వారు తెలిపారు.

# సీసీ కెమెరాల ఏర్పాటు బయోమెట్రిక్ విరమించుకోవాలి

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అంగన్వాడి కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు బయోమెట్రిక్ అమలు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించు కోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య డిమాండ్ చేశారు. జడ్చర్ల సిడిపిఓ కార్యాలయం ముందు సోమవారం అంగన్ వాడి కార్యకర్తలతో కలిసి ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులను దొంగలుగా చిత్రీకరిస్తూ అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు బయోమెట్రిక్ పెట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసమించుకోవాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ఏర్పడి 48 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు 60 శాతం కేంద్రాలకు పక్కా భవనాలు లేవని, 90శాతం అంగన్వాడి కేంద్రాల్లో డబుల్ సిలిండర్లు లేవని, కొన్ని కేంద్రాల్లో బాత్రూములు, మంచినీటి సౌకర్యం, కాంపౌండ్లు లేవని, మెస్ చార్జీలు పెంచకపోవడం వల్ల పెరుగుతున్న ధరలతో ఇబ్బందులు పడుతున్నారని, కూరగాయలు, పాలు, భద్రపరచుకోవడానికి ఫ్రిజ్లు లేవని, పురుగుల బియ్యం, ముక్కిపోయిన పప్పు, మురిగిపోయిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి, పిల్లలకు ఆహారాన్ని అందించే వ్యవస్థను మెరుగుపరచాలని, దశాబ్దాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటికీ ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత లేవని, ఐసిడిఎస్ పరిరక్షణ కోసం సూపర్వైజర్లు హరికృష్ణ యాప్స్ అనేకం ఉండగా కొత్తగా వీటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సర్వేల పేరుతో బయట తిరిగే ఉద్యోగులకు బయోమెట్రిక్ పెట్టడాన్ని తప్పుపట్టారు. ఐసిడిఎస్ బలోపేతం కోసం పెండింగ్లో ఉన్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరోజ, ప్రభావతి, రాజ్యలక్ష్మి, మహేశ్వరి, కమల, పద్మ, విమలమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## దివంగత హరనాథశర్మకు అన్నీ తామై అంత్యక్రియలు నిర్వహించిన విశ్రాంత ఉద్యోగుల సంఘం



**నాగర్‌కర్నూలు,మేజర్ న్యూస్:** సుదీర్ఘ కాలం నాగర్ కర్నూల్ జాతీయోన్నత పాఠశాలలో ఆంగ్లం బోధించి 29 ఏళ్ల క్రితం హరనాథశర్మ (87) పదవీవిరమణ చేసి నాగర్ కర్నూల్ లోనే నివాసం ఉంటున్నారు. ఆయన బార్యకూడ మరణించినారు. పుత్రిక పెళ్లైంది. కొడుకు తాను ఒంటరి జీవనం సాగిస్తున్నారు. బంధుమిత్రులులేరు. నిన్న మధ్యాహ్నం మరణించిన ఆయన పార్థివ దేహానికి నేడు సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియల నిర్వహించాల్సి ఉండగా బంధుమిత్రులు వచ్చే ఆశాభావం కనిపించకపోవడంతో నాగర్ కర్నూల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు జనుంపల్లి రాంచంద్రారెడ్డి, హెడ్ క్వార్టర్ అధ్యక్షులు బుసిరెడ్డిసుధాకర్ రెడ్డి ల నేతృత్వంలో కార్యకర్తలు వెంకట్ షెట్టి, పాండురంగయ్య , వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, మోహన్ రెడ్డి, యువకుడు హరీష్ మొదలగువారు తామున్నామని బరోసా ఇస్తూ ముందుకు రావడంతో పట్నం సురేష్ అయ్యగారు సాంప్రదాయ బద్ధంగ అంత్యక్రియల కార్యక్రమం నిర్విఘ్నంగ నిర్వహించడం జరిగింది.సాటి సీనియర్ సభ్యుల పట్ల విశ్రాంత ఉద్యోగుల సహకారానికి చుట్టుపక్కల వాళ్లు విశ్రాంత ఉద్యోగుల సంఘ సభ్యులను ప్రశంసించారు. సంతృప్తిని వ్యక్తంచేశారు. హిందూ శ్మశాన వాటిక నిర్వాహకులు బాలకిష్టయ్యఏర్పాట్లను కొరత లేకుండ చేశారు. పెద్దవయస్సు వారైన తలచుకుంటే సంఘటితంగ ఎంతటికార్యమైన నిర్వహించగలమని విశ్రాంత ఉద్యోగుల సంఘం మరోసారి నిరూపించగలిగింది.

## ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : మక్తల్ సీఐ. చంద్రశేఖర్



**మాగనూర్ మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకే, శాంతియుత వాతావరణంలో లోక్ సభ ఎన్నికలను నిర్వహించడానికి జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఐటిబిపి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం అని సిఐ తెలిపారు. మాగనూర్ టౌన్, వాడ్వాట్ గ్రామంలో పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ చంద్ర శేఖర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మరియు ప్రజలలో ఆత్మ విషయాన్ని విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రజలందరికీ జిల్లా పోలీసులు ఎల్లవేళలా తోడుంటారని ప్రజల్లో ధైర్యాన్ని కల్పించడానికి ఫ్లగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది అని సిఐ గారు తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ధైర్యంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడమే లక్ష్యంగా ఈ ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎండి అబ్దుల్ ఖాదర్, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# పాలమూరు రైతుబిడ్డకు రసాయన శాస్త్రంలో డాక్టరేట్



**వనపర్తిప్రతినిధి, మేజర్‌న్యూస్:** వనపర్తి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకురాలైన %=%.స్వాతికి సోమవారం రసాయన శాస్త్రంలో డాక్టర్ లభించింది. నిరంతర విద్యా పరిశోధనలతో డాక్టరేట్ సాధించడంపై పలువురు ప్రశంసలు అందుకుంటుంది. వనపర్తి పట్టణ కేంద్రానికి చెందిన ఆమె పట్టణ కేంద్రంలోనే తన విద్యాభ్యాసం కొనసాగింది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉస్మానియా యూనివర్సిటీలో చేశారు. ఎపిపిఎస్సి నుంచి పదేళ్ల క్రితమే (2013) ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలిగా ఎన్నికైనప్పటికీ రైతు కుటుంబం నుంచి వచ్చిన స్వాతి పట్టణ ప్రాంతాల్లో హైదరాబాద్ వంటి మహానగరాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలిగా అవకాశం వచ్చినప్పటికీ తన సొంత ఊరికి సేవ చేయాలనే ఉద్దేశంతో కేడిఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వనపర్తి లో అధ్యాపకురాలిగా పనిచేస్తోంది. ఎంతో మంది గ్రామీణ విద్యార్థులకు విద్యలో రాణించడానికి ఎన్నో స్ఫూర్తిదాయకమైన విషయాలు చెబుతూ ఉన్నత లక్ష్యాల వైపు విద్యార్థులు ప్రయాణించేలా వారికి సలహాలు సూచనలు ఇస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటుంది. గ్రామీణ కుటుంబ నేపథ్యం, కుటుంబ సభ్యుల సహకారంతో పాటు, అధ్యాపకుడైన భర్త భగవంత్ రెడ్డి ప్రోత్సాహంతో, తన పరిశోధనలు కొనసాగించి డాక్టరేట్ సాధించింది. రసాయన శాస్త్రంలో మైక్రో వేవ్ అసిస్టెంట్ సింథసిస్ అప్లికేషన్ పై ప్రొఫెసర్ డాక్టర్ యాదగిరి స్వామి ఆధ్వర్యంలో చేసిన పరిశోధనకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ అందుకుంది. డాక్టరేట్ సాధించడంపై ప్రిన్సిపాల్ %ఐతీ.ఖ%.చంద్రశేఖర్ సహ అధ్యాపకులు విద్యార్థుల అభినంధనలు, ప్రశంసలు కురిపించారు.

## ఘనంగా దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సోదరులు జనంపల్లి దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం రాజాపూర్ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. రాజాపూర్ ముఖ్య కూడలిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ గజమాలతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. దుష్యంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని రాజాపూర్ మండలం చెన్న వెళ్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టారం శివకుమార్ రెడ్డి విద్యార్థులకు పెన్నులు, నోట్ పుస్తకాలు అందజేశారు.

## బాండ్ల కొనుగోలు విధానాన్ని బహిర్గతం చేయాలి : సిఐటియు



**వంగూరు మేజర్ న్యూస్.** బాండ్ల కొనుగోలు విధానాన్ని బహిర్గతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి బి. బాలస్వామి డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికల బాండ్ల కొనుగోలు విధానం పై వ్యతిరేకిస్తూ సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ సుప్రీంకోర్టును ధిక్కరించి మోడీ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరును ఎండగడతామన్నారు . ఎస్ బి ఐ చైర్మన్ ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింత ఆంజనేయులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శివరాములు మల్లయ్య వెంకటయ్య బాలమ్మ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహం వద్ద స్టీల్ మెట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు వినతి

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద స్టీల్ మెట్లు, విగ్రహం చుట్టూ రైలింగ్ వర్క్ చేయాలని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ నాయకులు జి టి శ్యామ్ , జిల్లా అధ్యక్షుడు విశ్వం బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి గద్వాల ఆంజనేయులు పాల్గొన్నారు.



## స్నేహితురాలికి, స్నేహితుల చేయూత



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలానికి చెందిన ఎస్ ఎస్ సీ బ్యాచ్ 1999-2000కు సంబంధించిన పూర్వ విద్యార్థులు తమ తోటి స్నేహితురాలు అయినా కవిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇటీవల తమ భర్త శ్రీకాంత్ గౌడ్ నాలుగు సంవత్సరాల కిందటే మరణించాడు. తమతో పాటు చదివిన కవిత కుటుంబానికి అండగా నిలవాలని భావించి, అందరికీ సామాజిక మద్యమాల ద్వారా సమాచారం అందించారు. ఈ సందర్భంగా కవితకు ఎస్ఎస్సి బ్యాచ్ 1999-2000 పూర్వ విద్యార్థులు తమ వంతు సహాయంగా 35,000 ఆర్థిక సహాయం అందించారు.

## అభిమన్యు రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించిన వెంకటేష్

**రాజాపూర్, మేజర్ న్యూస్:** భారత రాష్ట్ర సమితి జడ్చర్ల నియోజకవర్గం యువ నాయకులు చించోడు అభిమన్యురెడ్డి పెళ్లి రోజును పురస్కరించుకొని సోమవారం జడ్చర్ల పట్టణంలోని శ్రీ సత్యేశ్వర సేవా ఆశ్రమంలో భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల యూత్ అధ్యక్షులు బంగారు వెంకటేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పెళ్లిరోజును పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ఆశ్రమ నిర్వాహకులు బంగారి వెంకటేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# డిఎంఅండ్‌ఎచ్‌ఓ హామీతో ధర్నా విరమించిన ఆశా కార్యకర్తలు



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు పెండింగ్లో ఉన్న లెప్రసీ డబ్బులు వెంటనే చెల్లించాలని పెండింగ్లో ఉన్న పారితోషకాలు వెంటనే చెల్లించాలని ఆశ వర్కర్స్ యూనియన్ నాగర్‌కర్నూల్ జిల్లా కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని %ణవీడనూ%. జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్‌కి అందజేశారు.అనంతరం సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించడ%శీ% జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గతంలో ఉన్న ప్రభుత్వం ఇప్పుడున్న ప్రభుత్వం ఆశా కార్యకర్తలతో వెట్టిచాకిరి చేయిస్తున్నారని దీని మూలంగా గతంలో లెప్రసీ సర్వే నిర్వహించిన ఆశా కార్యకర్తలకు డబ్బులు ఇవ్వకుండా అదనపు పని భారం పేరుతో ఆశా కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వ కార్యక్రమం వచ్చినా ముందుగా గుర్తొచ్చేది ఆశా కార్యకర్తలను కానీ వారికి పని అప్పగించడమే కానీ పనికి తగ్గ ప్రతిఫలం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. రాష్ట్రంలో గతంలో రెండు దఫాలుగా లెప్రసీ సర్వే నిర్వహిస్తే రోజుకు 75 రూపాయల చొప్పున ఆశా కార్యకర్త మరియు వాలంటీర్ ఇద్దరికీ 150 రూపాయల చొప్పున 14 రోజుల పాటు 2100 రూపాయలు చెల్లించాలి కానీ అవి ఏమి చెల్లించకుండా మళ్లీ సర్వే చేయమనడం అధికారులకు తగదని ఆయన అన్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాల్లో చెల్లించిన లెప్రసీ సర్వే డబ్బులు నాగర్ కర్నూలు జిల్లాలో ఎందుకు చెల్లించలేదని ఆయన ప్రశ్నించారు కేవలం 9750 పనిని బట్టి పారితోషికంతో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు అదనపు పని చేస్తే అదనపు పారితోషకం వస్తుందని కష్టపడి పని చేస్తే కష్టానికి ప్రతిఫలం ఇవ్వకపోవడం అధికారులు మోసం చేయడమేనని ఆయన అన్నారు. గతంలో కంటి వెలుగు సర్వే నిర్వహించిన డబ్బులు చెల్లించలేదని ప్రతి పనిని ఫ్రీగా చేయించడం అధికారులకు అలవాటైపోయిందని అన్నారు. గతంలో కరోనా కష్టకాలంలో పనిచేసిన ఆశా కార్యకర్తలకు 16 నెలల రిస్క్ అలవెన్స్ ఇవ్వకుండా ఆశా కార్యకర్తలను మోసం చేసిందని ఆయన అన్నారు ఆశా కార్యకర్తలకు ఈఎస్ఐ పీఎఫ్ అమలు చేయాలని 32 రకాల రిజిస్టర్స్ ప్రభుత్వమే ప్రింటింగ్ చేసి ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వ్యాక్సిన్ డబ్బాలను ఆశలతో పి ఎస్ ఎస్ సి లో పెట్టమనడం సరైన చర్య కాదని డాక్టర్ల సూపర్ వైజర్ వేధింపులు ఆపాలని జనరల్ ఆసుపత్రిలో ప్రత్యేక రూమ్ సదుపాయం ఆశలకు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పై సమస్యలు వైద్యాధికారికి అందజేయడం జరిగిందని దానికి సానుకూలంగా స్పందించిన జిల్లా వైద్యాధికారి సమస్యలు వెంటనే పరిష్కారిస్థానాన్ని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గుంపల్లి అశోక్ ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కే గీత ఆశ వర్కర్స్ శకుంతల సువర్ణ లక్ష్మీ జయ శ్రీ గౌరమ్మ పార్వతి షమీం కృష్ణవేణి భాగ్యమ్మ అలివేల వెంకటమ్మ చంద్రకళ లక్ష్మి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మన్న కుంట చెరువుకు కంచె ఏర్పాటు చేస్తాం

### : మరికల్ మండల తాసిల్దార్ సునీత



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో గల ధర్మన్న కుంట చెరువు అక్రమాలకు గురవుతుందన్న గ్రామ ప్రజలు తెలపడంతో జిల్లా అధికారులు స్పందించి ఇరిగేషన్ అధికారులతో, రెవెన్యూ అధికారులతో పరిశీలించడం జరిగిందని ఆమె తెలిపారు. సోమవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మరికల్ మండల కేంద్రంలో గల ధర్మన్న కుంట చెరువులో ఉన్న కొందరికి నోటీసులు కూడా అందజేయడం జరిగింద న్నారు. మరో రెండు రోజుల్లోపు బౌండ్రి (కంచె) నీ ఏర్పాటు చేస్తామని మరికల్ మండల తాసిల్దార్ సునీత వివరించారు.

## ఎన్నికల బాండ్లను బహిర్గతం చేయాలి : సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు




**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎలక్టోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎస్ బిఐ బ్యాంకు ముందు నిరసన చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై ఎన్నికల బాండ్లను అడ్డగోలుగా తీసుకున్నదని దీని ద్వారా వేల కోట్ల రూపాయలు బిజెపి ఖాతాలో జమ చేసుకొని ఎన్నికల కోసం వాడుకుంటున్నారని వీటిని వెంటనే ఎన్నికల కమిషన్ బహిర్గతం చేయాలని ఎస్ బిఐ వెంటనే ఈ బాండ్ల వివరాలను ఎన్నికల కమిషన్ కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్బిఐ చైర్మన్ బిజెపికి నరేంద్ర మోడీకి లోపల సహకరిస్తున్నారని అందుకే సమయం కావాలని సుప్రీంకోర్టును ఆశ్రయించారని సుప్రీంకోర్టు వెంటనే వివరాలు ఇవ్వాలని ఆదేశించాలని డిమాండ్ చేశారు.లోక్సభ ఎన్నికలకు ముందు దేశ ప్రజలందరికీ ఈ ఎలక్ట్రాన్లు బాండ్ల వివరాలు తెలవాలని అందులో నైతికత ప్రజలను అర్థం చేసుకుంటారని దీని ద్వారా బిజెపి నిజాయితీ ప్రజలకు బట్టబయలు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత జిల్లా నాయకులు అశోకు ,రామయ్య, సత్యనారాయణ శివరాం, రవి ,కార్తీక్ ,చారి తదితరులు పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** "పర్యావరణ పరిస్థితులు-సమాజంపై దుష్ప్రభావం" అనే ఈ అంశం పైన స్థానిక శ్రీ వివేకానంద కళాశాల డిగ్రీ ,పీజీ కళాశాలలో సోమవారం సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ ప్రాంత స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ ప్రాంత ప్రముఖ్ స్వామి పోతరాజు పాల్గొన్నారు.






ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు పర్యావరణంలో జరుగుతున్న పరిస్థితులు -వాటి దుష్పరిణామాలపై విద్యార్థులతో చర్చించారు. నీటి కాలుష్యం, భూ కాలుష్యం, చెట్లు నరికి వేయడం వల్ల మానవాళికి ఏ విధంగా ముప్పు వాటిల్లుతుందో విద్యార్థులతో చర్చించడం జరిగింది. పర్యావరణంలో తలెత్తుతున్న ఈ పరిస్థితులకు మనమే సమాధానం చెప్పాలని, అందుకొరకు ప్రతి విద్యార్థి పర్యావరణ పరిరక్షణ దిశగా ఆలోచించి తన జన్మదినం రాజు ఒక చెట్టును పెట్టి పెంచాలి, అదేవిధంగా వాతావరణం కలుషితం కాకుండా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడరాదని, పర్యావరణ పరిరక్షణ తన బాధ్యతగా స్వీకరించాలని ఈ కార్యక్రమంలో సూచించారు. ప్రతి విద్యార్థి పర్యావరణ సైనికునిగా మారి వాతావరణ పరిస్థితులను మెరుగుపరచుకొనుటకు తన వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. రాబోవు రోజుల్లో జరిగే ఎన్విరాన్మెంట్ మూమెంట్కు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు విద్యార్థి,యువత తోడ్పాటును అందించి ఆరోగ్యకరమైన వాతావరణ పరిస్థితులను నెలకొల్పాల్సిన పరిస్థితి ఉందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ డి విభాగ కన్వీనర్ మనీ వర్మ, మరియు ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివప్రసాద్, సిద్ధూ, శివరాం, ఇర్ఫాన్, శ్రీనాథ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని కమిషనర్



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ సమయపాలన పాటించడం లేదని, ఎప్పుడూ వచ్చిన ప్రజలకు కాలి కుర్చే దర్శనమిస్తుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొన్ని రోజుల నుండి కార్యాలయానికి ఎప్పుడు వస్తుండో తెలియడం లేదని, అవసరాల నిమిత్తం చరవాణిలో సంప్రదించిన స్పందిస్తలేరని పలువురు ప్రశ్నిస్తున్నారు, కమీషనర్ కోసం పట్టణ ప్రజలు కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నప్పటికీ కమిషనర్ మాత్రం చిక్కడు దొరకడు అనే సామెతల వ్యవహరిస్తున్నారని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు, కమిషనర్ కార్యాలయానికి వస్తున్నాడా లేదా అనే విషయం కూడా కింది స్థాయి సిబ్బంది కూడా తెలపడం లేదని, సిబ్బందిని అడిగిన మాకు తెలియదని సమాధానం చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, ఆన్ డ్యూటీ లో ఉంటూ కార్యాలయానికి రాకుండా తన సొంత పనులు చేసుకుంటున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి, ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండి తమ సేవలను అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## రెండు రోజులు త్రాగు నీరు నిలుపుదల

**మహబూబ్నగర్ అర్బన్ మేజర్న్యూస్:** 13 ఉదయం 8:00 గంటల నుండీ 14 మధ్యాహ్నం 12:00గంటల వరకు మొత్తం 28 గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని పుట్ట వెంకటరెడ్డి కార్యనిర్వాహక అభియాన్త మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు . అప్పనపల్లి బ్రిడ్జి దగ్గర రోడ్ క్రింద వున్న పైప్ లైన్ నుండి రోడ్ పక్కన వున్నా పైప్ లైన్ కు కనెక్షన్ పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. నాగసాల డబ్ల్యూ టిపి 33/11 కెవిసబ్స్టేషన్ మెంటేనేన్స్ మరియు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటిపి)క్లీనింగ్పనులు నిర్వహిస్తున్నట్లు. ఈపనుల వలన మాహబూబ్నగర్ టౌన్లోని ఏనుగొండ నుండీ మెట్టుగడ్డ కాలనీ వరకు మరియు మహబూబ్న గార్ (కొత్తపేట బీపీటీ), హన్వాడ(కొత్తపేట), జడ్చెర్ల (నక్కలబండ తండా బీపీటీ) మాడలాలలోని 56 గ్రామాలకు నీటిసారఫరా నిలిచిపోతుందని తెలిపా రు. ఇట్టి పనిని నేషనల్ హైవే -167 రోడ్ వ్డిటనింగ్ డిపార్ట్మెంట్, మాహబూ బ్నగర్ మున్సిపాలిటీ డిపార్ట్మెంట్, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ మరియు మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ సామాన్వయంతో చేయడం జరుగుతుందని తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నవీన్ కుమార్ రెడ్డి



**అయిజ మేజర్ న్యూస్ :** ఎమ్మెల్సీ చెల్లా వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే విజయుడుతోపాటు కలిసి ఎమ్మెల్సీ నామినేషన్ కార్యక్రమం లో నవీన్ కుమార్ రెడ్డి నామినేషన్ వేశారు. అనంతరం నవీన్ కుమార్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాములో పాలన సాగించి రాష్ట్రాన్ని సుపరిపాలంగా ఉంచిన తొలి పార్టీ అని అలాంటి పార్టీని నేడు ప్రజలు వదులుకొని చాలా ఇబ్బంది పడుతున్నారని పశ్చాతాప చెందుతున్నారని వారందరికీ ఈ జరగబోయే ఎన్నికలు మరొక అవకాశం కూడా భావించి బిఆర్ఎస్ పార్టీని పెద్ద ఎత్తున గెలిపిస్తే మళ్లీ రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు అవకాశం ఉందని అన్నారు. ఈ నామినేషన్ వేసే ప్రక్రియలో వారి వెంట ఐజ మండల ఎంపీపీ ప్రహ్లాద రెడ్డి ,వడ్డేపల్లి మున్సిపల్ చైర్మన్ కరుణ సూరి,ఐజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, వడ్డేపల్లి ఎంపీపీ, రాజోలు ఎంపీపీ భర్త నాతనేయలు , రాజోలి వైస్ ఎంపీపీ స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్

**గోపాలపేట మేజర్న్యూస్:** చాకలిపల్లి శివారు గోలకుంట తండాకు చెందిన లాలూ నాయక్ పెద్ద కుమారుడు ప్రసాద్ నాయక్ అనారోగ్యంతో మృతి చెందిన తో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కుమారుడు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్ రెడ్డి స్పందించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపించగా ఆ కుటుంబానికి గ్రామ అధ్యక్షులు సింగారపు వెంకట యాదవ్ ఆ రూపాయలను ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నరహరి ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య శేఖర్ రెడ్డి రాకాసి నవీన్ కుమార్ రెడ్డి గగనం బ్రహ్మేష్ తూర్పాటి సాయిబాబు తదితరులున్నారు.

# మరికల్ ధర్మన్నకుంట చెరువును పరిశీలించిన జిల్లా ఇరిగేషన్ అధికారులు





**మరికల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని ధర్మన్న కుంట చెరువును కొందరు నాయకులు అక్రమాలకు కనుమరుగు చేస్తున్నారని తెలిపారు. మరికల్ ధర్మన్న కుంట చెరువును పరిశీలించారు. ధర్మన్న కుంట చెరువు విస్తీర్ణను మరికల్ మండల సర్వే అధికారులు పరిశీలించారు. ఇట్టి చెరువులో వర్షం నీరు చెరువులో ఉండకుండా ముందస్తుగా మొరం వేయడం జరిగిందని అధికారులు వివరించారు. ఇట్టి పూర్తి నివేదికను మండల రెవెన్యూ శాఖ అధికారితోపాటు జిల్లా కలెక్టర్కు నివేదికను అందజేస్తామని జిల్లా ఇరిగేషన్ అధికారులు కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ధర్మన్న కుంట చెరువును పరిశీలించిన వారు మరికల్ మండల ఆర్ ఐ సుధాకర్ రెడ్డి సర్వేర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ను ఏర్పాటు చేస్తే కాంగ్రెస్కు మరింత మేలు

### - పార్లమెంట్ ఎన్నికల్లోపే ఇచ్చిన హామీ అమలు చేయాలన్న పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, నాయకులు ఎన్ పి వెంకటేష్





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో భాగంగా ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేస్తే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత మేలు జరిగే అవకాశం ఉంటుందని పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు ఎన్ పి వెంకటేష్ లు కాంగ్రెస్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ బీసీ వర్గాల్లో అనాదిగా వెనుకబడుతున్న ముదిరాజులను ఆర్థికంగా, రాజకీయంగా ముందుకు తీసుకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ముదిరాజులు అండగా ఉన్నారని పేర్కొన్నారు. గత పాలకులు ముదిరాజ్ సామాజిక వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగకుండా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని గత అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులందరూ పార్టీకి అండగా నిలిచి ప్రభుత్వాన్ని తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ తో పాటు ముదిరాజులను బిసి డి గ్రూపు నుండి బిసి ఏ గ్రూపులోకి మార్చే విషయమై కమిషన్ ను ఏర్పాటు చేసి పార్లమెంట్ ఎన్నికల్లోపే ప్రక్రియను ప్రారంభించాలని కోరారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులను రాజకీయంగా పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు కేటాయించిన సీట్లలో మక్తల్ నుండి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ఒక్కరే గెలిచారని, వారి ద్వారా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం సమర్పించి ముదిరాజుల సమస్యలను ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లోపే ముదిరాజులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మార్పీఎస్ పార్లమెంటు స్థాయి సమావేశాలను విజయవంతం చేేదం



**దేవరకద్ర మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని సోమవారం నాడు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసుకున్నటువంటి ఎమ్మార్పీఎస్ వారి ఆధ్వర్యంలో సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన. మహబూబ్నగర్లో జరిగే పార్లమెంటు స్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు.శ్రీరాములు అన్నారు. ఈ ఒక సమావేశానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ వస్తున్నట్లు. తెలిపారు కావున నియోజకవర్గ మండలాల ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తరలిరావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోపి బాలరాజు. నాయకులు శ్రీనివాసులు ఇందిరా రాజు. పెద్ద భీమన్న చిన్న భీమన్న నాయకులు.జిల్లా మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత డిప్యూటీ సీఎం పట్ల కుల వివక్ష పై

- సీఎం బహిరంగ క్షమాపణ చెప్పాలి
- టెంపుల్ ఈవో పై చర్యలు తీసుకోవాలి
- కెవిపిఎస్ డిమాండ్

**పాలమూరు మేజర్ న్యూస్ :** యాదగిరి గుట్ట యాదాద్రి బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ప్రభుత్వం తరపున వెళ్ళిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర మంత్రులు కుర్చీలపై కూసోని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను నేలపై కూర్చో బెట్టి వివక్షత పాటించడం పట్ల అగ్రకుల దురంకారానికి నిదర్శనం అని కెవిపిఎస్ అభిప్రాయ పడుతుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దుర్మార్గమైన ఘటనను ప్రజలు ప్రజాస్వాముకవాదులు ఖండించాలని కెవిపిఎస్ కోరారు. యాదాద్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ అధికారిక కార్యక్రమంనిర్వహించి డిప్యూటీ సీఎం అవమానించడం ప్రోటాకాల్ పాటించకపోవడం కెవిపిఎస్ తీవ్ర అభ్యంతరకరమన్నారు. టెంపుల్ సీఈఓపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక డిప్యూటీ సీఎం స్థాయిలో కుల వివక్షత అంటరానితనం ఇలా ఉంటే సాధారణ దళిత పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. నేటి హైటెక్ యుగంలో ఈ కుల వ్యవస్థ సంఘటనలో మాయని మచ్చలని ఆవేదన వ్యక్తం చేశారు. టెంపుల్ సీఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

నాగర్కర్నూల్ జిల్లా : అచ్చంపేట, టౌన్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456